సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
సోమవారం, జూన్ 03, 2024
డిజిటల్



## తెలంగాణ
# బానిసత్వాన్ని భరించదు
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



- ప్రేమను పంచడం, పెత్తనాన్ని ప్రశ్నించడమే ప్రజల తత్వం
- ప్రతిపక్షాలకు గౌరవమిచ్చాం
- మూడు జోన్లుగా తెలంగాణ
- అభివృద్ధికి పెద్దపీట
- వైభవంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

5 లో..



రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి జాతీయ జెండాను ఆదివారం ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్ అనురాగ్ జయంతి పూల మాల వేసి నివాళులర్పించారు.

- తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల)

2 లో

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342

# ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ సే జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కోకన్వీనర్ ఆడెపు రవీందర్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బర్కం లక్ష్మి జిల్లా అధికార ప్రతినిధి వర్గం నవీన్ యాదవ్ పట్టణ పట్టణ ఉపాధ్యక్షుడు గాజుల సదానందం గాజుల వేణు పత్తిపాక సురేష్ ఓంకారపు రాజు తౌటు రాజలింగం చొప్పదండి శ్రీనివాస్ గుడ్ల విష్ణు అల్వాల నరహరి ఆడెపు వేణు తాటిపాముల సత్యం కోడం రవి, కోడం శ్రీనివాస్ కూరపాటి శ్రీధర్ శేఖర్ తాటిపాముల విష్ణు మంచి కట్ల భాస్కర్ వేముల పోశెట్టి గోరెటియాల ప్రకాష్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల నివాళి

**తెలంగాణ ప్రభ, (నర్సాపూర్) :** నర్సాపూర్ నియోజకవర్గంలో ని పాలు మండలాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పలు మండలాల్లో తెలంగాణ తల్లికి పూలమాల వేసిన ఉద్యమకారులు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తొలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి అన్ని విధాలు గా ఆదుకోవాలని వారు అన్నారు ఉద్యమ ఆకాంక్షలను అమరవీరుల ఆశలను ప్రభుత్వం నెరవేర్చేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి జాతీయ జెండాను ఆదివారం ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్లలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్ అనురాగ్ జయంతి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధించిన ఘనతను నలుదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించు కుంటున్నందుకు సంతోషిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రాముఖ్యతను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెల్లో వివరిస్తూ ఉద్యమకారులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం, ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ పది వసంతాలు పూర్తి చేసుకొని 11వ వసంతంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బాగా పనిచేసి విజయవంతముగా పూర్తి చేసిన ఉద్యోగులు, అధికారులు, పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా అభినందిస్తూ, ఇదే స్ఫూర్తినీ భవిష్యత్ లో కొనసాగిస్తూ మన రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాల్లో, అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరుతూ, నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రజలను చైతన్యపరచడంలో తమవంతు సహకారం అందిస్తున్న ప్రింట్& ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మరోసారి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్పర్సన్ న్యాలకొండ అరుణ, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జడ్పీ సీఈవో ఉమా రాణి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, ఏఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటా పాటలతో అలరించారు.

## కోటగిరి మండల కేంద్రంలో..

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మం డల ప్రజా పరిషత్ కార్యాలయంలో సహకార సంఘం కార్యాలయంలో గ్రామ పంచాయతీలో మార్కెట్ కమిటీ కార్యాలయంలో రైతు వేదిక కార్యాలయంలో వివిధ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల అధ్యక్షులు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగా రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. స్ఫూర్తితో సాధించుకున్న స్వరాష్ట్రంలో ఆర్థిక సమానత్వం స్వవలంబన దిశగా సాగిద్దాం బంగారు తెలంగాణ దిశగా పయనిద్దాం అని కొనియాడారు. పది సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా మండల ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాస్ వైస్ ఎంపీపీ గంగాధర్ పటేల్ ఎంపీటీసీ కొట్టం మనోహర్ ఉమా రాంబాబు, ఎంపీటీసీ విట్టల్ సహకార సంఘ అధ్యక్షులు కూచి సిద్దు మాజీ ఎంపీటీసీ సలీం మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రావు మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ బర్ల మధు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆనంద్ మైనార్టీ నాయకులు జుబేర్ హైమద్ వహీద్ హుస్సేన్ అధికారులు.... తహసిల్దార్ సునీత అగ్రికల్చర్ ఏవో శ్రీనివాసరావు మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ ఎంపీఓ మారుతి గ్రామపంచాయతీ ఈవో ముజాఫర్ బేగ్ తహశీల్దార్ సిబ్బంది ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.





## కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో ఆదివారం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు జువ్వాడి కృష్ణారావు రావుల ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ జెండాను ఆవిష్కరించి, ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ తో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం ప్రధాన కార్యదర్శి నజ్జు, కార్యదర్శులు మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత, పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలందించాలి

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ
- గాజులరామారంలో లలిత 100 పడకల మల్టీ ఫెసిలిటింగ్ హాస్పిటల్ ప్రారంభం



**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ లలిత ఆస్పత్రి వర్గాలకు సూచించారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి మహాదేవపురంలో లలిత 100 పడకల మల్టీ ఫెసిలిటీ హాస్పిటల్ ను కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి, జంట సర్కిళ్ల కార్పొరేటర్లు రావుల శేషగిరి,కొలుకుల జగన్,మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి,టీపీసీసీ ప్రతినిధి సొంటిరెడ్డి పున్నారెడ్డి,జంట నగరాల వై.ఎఫ్.సి.ఏ. అధ్యక్షులు దంపబోయిన శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జి భీమ్ భరత్,ఆస్పత్రి చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి గుర్రాల, డైరెక్టర్ల బృందం తో జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజానర్సింహ మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించాలానే లక్ష్యంతో లలిత హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అత్యాధునిక పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో ఇంత పెద్ద ఆసుపత్రి ప్రారంభించడం ఎంతో సంతోషకరం అన్నారు.పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తక్కువ ఫిజులతో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు.అనంతరం లలిత ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి గుర్రాల మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్షను లేకుండా పేద ప్రజలకు,రోగులకు సకాలంలో మెరుగైన వైద్యాన్ని అందించాలానే లక్ష్యంతోనే ఈ ప్రాంతంలో లలిత 100 పడకల మల్టీ ఫెసిలిటీ హాస్పిటల్ ను ప్రారంభించామని తెలిపారు.తమకు స్థానిక నాయకులు ప్రజలంతా సహకరించాలని కోరారు.హాస్పిటల్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆసుపత్రి యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కస్తూరి బాలరాజ్,విజయ్ రామిరెడ్డి, అడ్వకెట్ యస్.కమలాకర్, తెలంగాణ సాయి,దరువు అంజన్న,సిద్దనోళ్ల సంజీవరెడ్డి, లలిత హాస్పిటల్ సీఈఓ. హరీష్ రెడ్డి,ఎండీ వై.యాదగిరి రెడ్డి,కో ఆర్డినేటర్ పట్నాల జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### ఎంపీపీ పడిగల మానస

**తెలంగాణ ప్రభ,(తంగళ్ళపల్లి) :** రాష్ట్ర ఏర్పాటులో అమరవీరుల త్యాగాలు మరువలేనివని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ పడిగల మానస పేర్కొన్నారు. ఆదివారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జెండాను ఆవిష్కరించి, అమరవీరులను స్మరించుకున్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పాదాభివందనాలు తెలియజేశారు. అలాగే మండలం లోని తహసిల్దార్ కార్యాలయంతో పాటు పోలీస్ స్టేషన్ పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ఎంపీటీసీలు దుర్గ ప్రసాద్, స్వప్న,ప్రసూన,ఎంపీడీవో జోగం రాజు సూపరిండెంట్ విజేందర్రెడ్డి,పాక్స్ చైర్మన్ బండి దేవదాస్, వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## తైక్వాండో స్టూడెంట్స్‌కి కలర్ బెల్ట్ ప్రధానోత్సవం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రకాశం రోడ్డు లోని స్థానిక కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో ఆదివారం మాస్టర్ తైక్వాండో క్లబ్ తరపున తైక్వాండో స్టూడెంట్స్ కి కలర్ బెల్టులు, సర్టిఫికెట్లను తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ జి సంతోష్ కుమార్ చేతులమీదుగా పరీక్ష నిర్వహించి అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ అధినేత కటుకం జగదీశ్వర్ , కే పి ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ జి వెంకటేష్ ,జి కె బిల్డర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ అధినేత గుంటుక రాజు, కేశవ హాస్పిటల్ అధినేత డాక్టర్ దిలీప్ రావు, డాక్టర్ అన్వేష్, నావనంది రమేష్, ఎస్ సంతోష్ కుమార్, పి రాజేందర్, సోయాబ్ , ధరణి, సంధ్య, దీక్షిత, హర్షిని, స్టూడెంట్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వృద్ధుడి కౌన్సిలర్ చేయూత

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** సిరిసిల్ల పట్టణంలోని 34 వ వార్డు కౌన్సిలర్ దార్ల కీర్తనసందీప్ వృద్ధాప్యంతో బాధపడుతున్న ఇప్పకాయల మనమ్మ భర్త నాగేందర్‌ని మండపల్లిలోని ప్రభుత్వ వృద్ధాశ్రమంలో చేర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పకాయల మనమ్మ భర్త నాగేందర్ గత కొంతకాలంగా ఒంటరి జీవితాన్ని గడుపుతూ మానసిక వేదనకు గురవుతున్నారు. వీరి పరిస్థితిని చూసి పలుమార్లు ఇప్పకాయల మనమ్మతో సరదాగా మాట్లాడుతూ ఉండేవారం. అయినప్పటికీ వయసు రీత్యా తనకి ఎవరూ లేరని ఒంటరి భావాన్ని ఎవరు ఇప్పకాయల మనమ్మ మనసు నుంచి తొలగించలేకపోయారు. దీంతో తన వయసు వారు ఉంటున్న ప్రభుత్వ వృద్ధాశ్రమం గురించి చెప్పి ఆమె ఇష్ట ప్రకారం జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజ్యంతో మాట్లాడి ఆదివారం ఇప్పకాయల మనమ్మ గారిని మండపల్లిలోని ప్రభుత్వ వృద్ధాశ్రమంలో చేర్పించడం జరిగిందన్నారు. ఒంటరితనంతో మానసికంగా బాధపడుతున్న వారికి ఈ ప్రభుత్వ వృద్ధాశ్రమాలు మనశ్శాంతిని కలిగిస్తాయన్నారు. అలాగే ప్రతి ఒక్కరు తమ ఇండ్లలో ఉండే పెద్దవారిని ప్రేమగా చూసుకుంటూ కుటుంబ విలువలు పాటిస్తూ భావి తరాలకు చక్కని సందేశాన్ని ఇవ్వాలని ఈ సందర్భంగా కీర్తన కోరారు.



## తీపి కబురు..

### రేషన్ షాప్‌లకు చక్కెర సరఫరా

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** కొన్ని నెలలుగా జిల్లాలో రేషన్ షాప్‌లకు చక్కర సరఫరా కావడం లేదు. ఈ క్రమంలో మే 10వ తేదీన పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్, కుసుమ గణేష్ చిప్ప దేవదాస్ వేముల పోశెట్టి రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. దీంతో డీఎస్ఓ స్పందించి రేషన్ షాప్‌లకు చక్కెర పంపిణీ చేసేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమ అభ్యర్థనను మన్నించి చక్కెర సరఫరా చేసిన అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతినెల చక్కెర ఇవ్వాలని కోరారు. రేషన్ కార్డులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని శ్రీనివాస్ కోరారు.





## సీపీఐ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరణ

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో జాతీయ జెండాను పార్టీ మండల కార్యదర్శి ఏ విట్టల్ గౌడ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ దుబాస్ రాములు, కోటగిరి మం డల కార్యదర్శి ఏ.విటల్‌గౌడ్. మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం సకల జనులు పోరాట ఫలితంగా త్యాగాల పునాదులపై తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారు తెలిపారు. అప్పటి యూపీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని వారు పేర్కొన్నారు. ఈ జెండా ఆవిష్కరణలో సిపిఐ నాయకులు నల్ల గంగాధర్, జి రాజు, వన్నే రాములు, సున్నం హనుమాన్లు, పాషా, జలాల్, నవీన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## వివాహానికి ఆర్థికసాయం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండలంలోని జల్లాపల్లి ఫారం నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ మహబూబ్ కుమార్తె అస్మాబేగం వివాహానికి రాష్ట్ర మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాసరావు 15,000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతు... నా కుమార్తె వివాహానికి ఆర్థిక సాయం అందజేసినందుకు వారి కుటుంబానికి ఆయనకు ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామరంచ సొసైటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఇక్బాల్ నారాయణ రెడ్డి, రాంబాబు, మొహినుద్దీన్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలో పొమ్మేడి గజేందర్ (35) సంవత్సరాలు వివాహం జరిగి 8 సంవత్సరాలు కావడంతో సంతానం కాకపోవడంతో భార్య 8 నెలల నుండి పుట్టింటికి వెళ్లడంతో మనస్థాపానికి గురై ఇంట్లో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఎస్సై సందీప్ తెలిపారు. దరఖాస్తు దారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోటగిరి ఎస్సై సందీప్ తెలిపారు.



# ధూమపానంతో అనర్థాలు



పొగాకు అనేది సొలనేసి కుటుంబానికి చెందిన మొక్క. దీనిని పొగ చెట్టు అని కూడా పిలుస్తారు. ఈ ఆకుల నుండి పొగ విడుదల అవుతుంది. కాబట్టి దీనిని పొగ చెట్టు లేదా పొగాకు అంటారు. పొగాకు చెట్టు యొక్క ఆకుల నుండి చుట్టలు, సిగరెట్లు తయారు చేస్తారు. దీని శాస్త్రీయ నామం 'నికోటియానా టోబాకామ్' అంటారు. పూర్వం దీనిని వైద్యానికి, ఔషధాలలో వాడేవారు. తర్వాత ఎక్కువగా ఇది మత్తు పదార్థం గానే పేరు పొందింది. దక్షిణ అమెరికా ఆర్థిక వ్యవస్థ పొగాకు ఉత్పత్తి మీదనే ఎక్కువగా ఆధారపడి పది ఉంటుంది. ఈ పొగాకుకు 'జీన్ నికోట్' పేరు మీదుగా గౌరవార్థంగా నికోటియానా అనే పేరు పెట్టారు. ఇతడు పోర్చుగల్ లోని ఫ్రెంచి రాయబారి. పొగ తాగడం వలన ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె వ్యాధులు ప్రధానంగా కలిగే నష్టాలు. దీన్ని గుర్తించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనికో రోజును పెట్టాలని నిర్ణయించింది. మే నెల 31వ తేదీన ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా 1988 లో ప్రకటించింది. పొగాకు వాడటం వల్ల వచ్చే సమస్యలను వివరించి దాని బారిన పడి ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ఈ ప్రత్యేకమైన రోజును ఏర్పాటు చేసింది.

ప్రతి ఏటా ఇరవై నాలుగు గంటల పాటు పొగాకు వాడకుండా ఆపేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కోరింది. మొదటగా 1987 లో ఏప్రిల్ 7వ తేదీన పొగాకు వ్యతిరేక దినోత్సవం జరపాలని నిర్ణయించారు. పొగాకు వినియోగదారులకు వాటి వలన కలిగే నష్టాలను వివరించారు. ఈ అవగాహనా కార్యక్రమాల వలన భారతదేశంలో మంచి ఫలితం కనిపించింది. అంతకు ముందు పొగ తాగేవారి సంఖ్య 33.8% ఉండగా ఆ తర్వాత 23% శాతానికి తగ్గిపోయింది. 1988 నుంచి మే నెల 31వ తేదీన పొగాకు వ్యతిరేక దినోత్సవం జరపాలని తీర్మానించారు.

ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాలను రకరకాల థీమ్‌లతో నిర్వహిస్తారు. 2010లో 'బ్రేక్ ఫ్రీ' అనే నినాదంతో పొగ ప్రియులను పొగ శృంఖలాల నుండి బయపడేలా ప్రోత్సహించింది. 'వదిలేసే సమయం వచ్చిందా?' అనే థీమ్ 2011 లో పొగతాగే వారి ముందుకు ఈ దినోత్సవం వచ్చింది. పొగాకు అలవాటు కారణంగా ప్రతి 8 నిమిషాలకు ఒకరు మరణిస్తున్నారు. అమెరికాలో అంతర్యుద్ధం తరువాత సిగరెట్లు వాడకం ఎక్కువగా పెరిగింది. సిగరెట్ల వ్యామోహానికి పురుషులే కాక ఈ మధ్య మహిళలు కూడా మోజు పెంచుకుంటున్నారు. ఫలితంగా గర్భస్థ శిశువుల మీద పొగాకు ప్రభావం పడుతున్నది. పుట్టుకతోనే అనేక వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నది. సినిమాల ప్రబావం వలన యువత పొగాకుకు బానిసలవుతున్నారు.

సిగార్, సిగరెట్, బీడీ, తంబాకు, గుట్కా ఏ పేరుతో ఏ రూపంలో పొగాకును తీసుకున్నా శరీరానికి హానికరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. 'ధూమపానం ఆరోగ్యానికి హానికరం' అని సినిమా ప్రారంభంలో ట్రైలర్లు వేసినా, సిగరెట్ల మీద ముద్రించినా ఫలితం మాత్రం శూన్యం. సినమాలలో హీరోలు స్టైలుగా సిగరెట్లు, సిగార్లు తాగడం చూసిన యువకులు వాటిపై మోజు పడుతున్నారు. నగరాలో పబ్ కల్చర్లు, వీకెండ్ పార్టీలు పెరుగుతున్నాయి. ఫలితంగా హుక్కా సెంటర్లు పెరుగుతున్నాయి. వీటి ద్వారా యువత ఏదో రిలాక్స్ అవుతున్నామనుకుంటూ పొగాకుకు బానిసలవుతున్నారు.మొదట్లో సరదాగా మొదలు పెట్టిన సిగరెట్టు వాడకం, ఆ తర్వాత మానుకోలేని అలవాటుగా మారుతున్నది. పొగాకును నోటిలో పెట్టుకుని నమలడం ద్వారా నోరు పొక్కిపోయి పుండుగా మారుతుంది. ఆ తరువాత అది క్రమంగా నోటి క్యాన్సర్ గా మారుతుంది. నోరు, దవడ, గొంతు లోని కణజాలాలన్ని వ్యాధి పరమవుతాయి. మాట్లాడలేకపోవడం, మింగలేకపోవడం వంటి లక్షణాలతో క్యాన్సర్ పెరిగి పెద్దదవుతుంది.

సిగరెట్ పొగలో నికోటిన్ మాత్రమే కాకుండా నాలుగు వీల రసయానాలు ఉంటాయి. వీటిలో పందొమ్మిది రకాల క్యాన్సర్ కారకాలు. సరదాగా మొదలు పెట్టిన ధూమపానం మానలేని వ్యసనంగా మార్చే శక్తి నికోటిన్ కు ఉంది. ఈ వాస్తవాలను ప్రజల్లో వ్యాప్తి చేసిన తరువాత ధూమపాన శాతం తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం భారతదేశంలో ధూమపానీయాల సంఖ్య పదకొండు కోట్లు ఉండగా గుట్కా, పాన్ మసాలా వాడకం దారులకు అంతే లేకుండా ఉన్నది. పొగాకు వలన క్యాన్సర్లు, గుండె జబ్బులతో పాటుగా మధుమేహం, కీళ్ళవాతం, అంధత్వం వంటి సమస్యలూ వస్తాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. తాజా పరిశోధనల వలన సంతాన లేమి కూడా సంభవిస్తున్నదని తెలుస్తుంది.

పొగ తాగే వారూ మాత్రమే కాకుండా పొగ పీల్చే వారికీ ప్రమాదం. సంభవిస్తున్నది. పొగ పీల్చేవారిలో సైతం 30% నోటి క్యాన్సర్లు వస్తున్నాయి. దీని వలననే బహిరంగ ప్రదేశాలలో పొగ తాగడం నిషేధమయింది. 2004 లో కేంద్ర ప్రభుత్వం దీనిని చట్టంగా తీసుకు వచ్చింది. స్కూళ్ళ వద్ద ఎలాంటి పొగాకు ఉత్పత్తులు అమ్మరాదని కూడా నిషేధం విధించింది. అయినప్పటికీ ఈ చట్టాలు అమలవుతున్నట్లు కనిపించడం లేదు.

పొగాకు పంటను తగ్గించడం, సిగరెట్ల రేట్లను పెంచడం ద్వారా పోఅగా రాయుళ్ళ సంఖ్యను తగ్గించాలని కొన్ని దేశాలు భావించాయి. పన్నుల రాబడీని పట్టించుకోనందువల్ల కెనడా, మెక్సికో, ఐస్ లాండ్ దేశాల్లో 60% శాతం వినియోగం తగ్గింది. పొగాకు వినియోగం, ఉత్పత్తుల్ని నిషేదించిన తొలి దేశంగా బూతాన్ చరిత్ర సృష్టించింది. ఆరు కోట్ల మంది వ్యాపారులు, 60 లక్షల మంది పొగాకు రైతులు ఉన్నారు. వీరిని ప్రత్యామ్నాయ పంటల వ్యాపారుల దిశగా మళ్లిస్తే నిషేధం అమలవుతుంది. పొగాకు ప్రమాదాల గురించి పాఠ్య పుస్తకాల ద్వారా బోధించాలి. తల్లి దండ్రులు జాగ్రత్త పడితే పిల్లలు దీని బారిన పడకుండా కాపాడవచ్చు.








వ్యాసకర్త
డాక్టర్ కందేపి రాణీప్రసాద్

# తెలంగాణ బానిసత్వాన్ని భరించదు

- సీఎం రేవంత్రెడ్డి
- ప్రేమను పంచడం, పెత్తనాన్ని ప్రశ్నించడమే ప్రజల తత్వం
- ప్రతిపక్షాలకు గౌరవమిచ్చాం
- మూడు జోన్లుగా తెలంగాణ
- అభివృద్ధికి పెద్దపీట
- వైభవంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** తెలంగాణ జీవనశైలి స్వేచ్ఛ అని.. ఇక్కడి ప్రజలు బానిసత్వాన్ని భరించరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అంతకు ముందు అమరవీరుల స్తూపం వద్ద మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రేమను పంచడం, పెత్తనాన్ని ప్రశ్నించడం రాష్ట్ర ప్రజల తత్వమని చెప్పారు. సంక్షేమం ముసుగులో చెరబట్టాలని చూస్తే ఇక్కడి సమాజం సహించదన్నారు. కాంగ్రెస్ పాలనలో పాలకులు, పాలితుల మధ్య గోడలు బద్దలు కొట్టామని వివరించారు. ఇందిరా పార్కులో ధర్నాలకు అనుమతినిచ్చినట్లు చెప్పారు. ప్రతిపక్షానికి గౌరవం ఇచ్చామన్నారు. తెలంగాణ కలను సాకారం చేసిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీకి ఈ సందర్భంగా సీఎం రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు జాతీయ పతాకాన్ని సీఎం ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను సీఎం రేవంత్ విడుదల చేశారు. తెలంగాణ డ్రీమ్– 2050 మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నామని చెప్పారు.

### మూడు జోన్లుగా తెలంగాణ

తెలంగాణను మూడు జోన్లుగా విభజన చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న ప్రాంతం అర్బన్ తెలంగాణ, ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు ప్రాంతం వరకు సబ్ అర్బన్ తెలంగాణ, రీజినల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దు వరకు గ్రామీణ తెలంగాణగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూడు ప్రాంతాలకూ త్వరలో అభివృద్ధి ప్రణాళికలు ప్రకటిస్తామని తెలిపారు. త్వరితగతిన రీజినల్ రింగు రోడ్డు పూర్తిచేస్తామన్నారు.

### అభివృద్ధికి పెద్దపీట..

తమ పాలనలో అభివృద్ధికి పెద్ద పీట వేయబోతున్నట్టు రేవంత్రెడ్డి వెల్లడించారు. "తాలు, తరుగు లేకుండా ధాన్యం కొంటున్నాం. తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొంటున్నాం. రైతుల ఖాతాల్లో రూ.7,500 కోట్లు జమ చేశాం. మూసీ సుందరీకరణ కార్యక్రమాన్ని చేపడతాం. దీనికోసం రూ.వెయ్యి కోట్లు కేటాయించాం. ప్రజల అవసరాలకు తగినట్లు మెట్రో విస్తరణ జరుగుతుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ నీరు ఇచ్చే ప్రాజెక్టులకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. డ్రగ్స్, గంజాయిని ఉక్కుపాదంతో అణచివేస్తాం. ఈ అంశంలో ఎంతటి వారున్నా వదిలిపెట్టం. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10లక్షలకు పెంపును అమలు చేశాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. 30వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. 11,062 పోస్టులతో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చాం. ఈ ఏడాది 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ.22,500కోట్లు కేటాయించాం. మండల కేంద్రాల్లో అంతర్జాతీయ మోడల్ స్కూళ్ల నిర్మాణం మా బాధ్యత. స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నాం'' అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

### రాష్ట్ర గీతావిష్కరణ.. అందెశ్రీ భావోద్వేగం..

'తెలంగాణ వచ్చి పదేళ్లయినా రాష్ట్ర గీతం లేదు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ' రాష్ట్ర గీతంగా ఉండాలని అనుకున్నాం. ఇప్పుడు రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటిస్తున్నాం. జాతి చరిత్రకు అద్దంపట్టేదే రాష్ట్ర చిహ్నం. జాతి చరిత్ర మొత్తం నిక్షిప్తమై ఉండేది అందులోనే. సూచనలకు అనుగుణంగా నూతన చిహ్నాన్ని రూపొందిస్తున్నాం. ప్రజల ఆకాంక్షల మేరకు టీఎస్‌ను.. టీజీగా మార్చాం. సగటు గ్రామీణ మహిళా రూపమే తెలంగాణ తల్లి రూపంగా ఉండాలి'' అని రేవంత్ అన్నారు. 2 నిమిషాల 32 సెకన్ల నిడివితో జయజయహే తెలంగాణ సాంగ్ ను విడుదల చేశారు. పరేడ్ గ్రౌండ్ వేదికపై నుంచి పాటను వినిపించారు. రాష్ట్ర గీతం ఆవిష్కరణ సమయంలో భావోద్వేగానికి గురయ్యారు గీత రచయిత అందెశ్రీ. కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి పాల్గొన్నారు.






### సోనియా శుభాకాంక్షలు..

కాంగ్రెస్ అగ్రనేత ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమరులైన వారికి నివాళులు అర్పించారు. "ప్రజల ప్రత్యేక రాష్ట్ర కలకు ప్రజల సహనం, సంకల్పం సహాయపడింది. గడిచిన పదేళ్లలో తెలంగాణ ప్రజలు నాకు ఎంతో గౌరవం, ప్రేమను ఇచ్చారు. సుభిక్షమైన, అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని నిర్మించడానికి మీరు మా పార్టీకి అప్పగించిన కలలన్నీ నెరవేర్చడం నా కర్తవ్యంగా భావిస్తున్నా. తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన హామీని నెరవేర్చడంలో ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోదని మీ అందరికీ హామీ ఇస్తున్నా. తెలంగాణ పదో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రగతి, ఉజ్వల భవిష్యత్తు కోసం మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా" అని సోనియా గాంధీ అన్నారు.

### ట్యాంక్ బండ్ పై అంబరాన్నంటిన దశాబ్ది ఉత్సవాలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై నిర్వహించిన సంబురాలు అంబరాన్నంటాయి. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలను వీక్షించేందుకు హైదరాబాద్ వాసులు భారీగా తరలిరావడంతో ట్యాంక్ బండ్ పరిసరాలు జనసంద్రంగా మారాయి. ఓ వైపు వర్షం పడుతున్నప్పటికీ వేడుకలను తిలకించేందుకు అత్యధికంగా ప్రజలు తరలిరావడం గమనార్హం. సాయంత్రం 6.30 గంటల నుంచే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన కళాకారులు తెలంగాణ చరిత్ర, సంస్కృతిని చాటి చెబుతూ 17 రకాల కళలను ప్రదర్శించారు. సుమారు 700 మంది కళాకారుల ప్రదర్శన సమయంలో పూర్తి తెలంగాణ గీతాన్ని వినిపించారు. ఐదు వేల మంది ట్రైనీ పోలీసులు జాతీయ జెండాతో ఫ్లాగ్ వాక్ నిర్వహించారు. ఫ్లాగ్ వాక్ జరుగుతున్నంత సేపు తెలంగాణ ఫుల్ వర్షన్ గీతం వినిపించారు. లేజర్ షో, లైటింగ్, భారీ ఎల్ ఇ డి స్క్రీన్స్, 80 కి పైగా ఫుడ్ స్టాల్స్, గేమింగ్ స్టాల్స్ ఆవిర్భావ వేడుకలకు వచ్చిన వారిని ఆకర్షించాయి. వర్షం పడుతున్నప్పటీ సంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. హుస్సేన్ సాగర్ మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేలా ఫైర్ వర్క్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేదికపై ప్రముఖ సంగీత దర్శకుడు కిరవాణి, కవి అందేశ్రీ లను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించారు.









## జాతీయ జెండా ఆవిష్కరించిన కూన

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల సహకారంతో, అమరుల త్యాగాలతో తెలంగాణ ఏర్పాటు చేసుకున్నామని, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సోనియా గాంధీదని, తెలంగాణ ప్రజల ఆశయాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఉందని, సంపూర్ణ సామాజిక విధానం ద్వారా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు లక్ష్మారెడ్డి, బొబ్బ రంగారావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి , కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శివకుమార్, రహమతుల్లా, శ్రీధర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, ఓరుగంటి కృష్ణా గౌడ్, బాలప్ప, ఏర్వ వెంకటరమణ, గుమస్తా మధుసూదన్, శివ, వేణుగోపాల్, టైసన్, కృష్ణమనాయుడు, భూషణం, శ్రీను, జహంగీర్, వెంకటేష్ యాదవ్, నవాజ్, షబ్బీర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.







# శుభ్‌మన్ గిల్ పెళ్లి రూమర్లపై క్లారిటీ

టీమిండియా యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్ త్వరలో ఓ ఇంటివాడు కానున్నాడంటూ సోషల్ మీడియాలో పలు వార్తలు హల్చల్ చేశాయి. బాలీవుడ్ సీరియల్ నటి రిధిమా పండిట్‌ను గిల్ పెళ్లి చేసుకోనున్నాడంటూ నెట్టింట రూమర్స్ చక్కర్లు కొట్టాయి. ఈ ఏడాది డిసెంబర్‌లో ఈ జంట పెళ్లి పీటలెక్కనుందని పుకార్లు షికారు చేశాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఈ రూమర్లపై నటి రిధిమా స్పందించారు.

"నేను ఉదయానే లేచి చూడగానే నాకు జర్నలిస్టుల నుంచి పలు ఫోన్ కాల్స్ వచ్చాయి. వాళ్లందరూ నా పెళ్లి గురించే అడిగారు. నేను పెళ్లి చేసుకోవట్లేదు. ఒకవేళ నా లైఫ్‌లో అలాంటి ముఖ్యమైనది ఏదైనా జరిగితే నేను కచ్చితంగా అనౌన్స్ చేస్తాను. ఈ రూమర్స్‌లో ఎటువంటి నిజం లేదు" అంటూ క్లారిటీ ఇచ్చేశారు.

ఇక రిధిమా పండిట్ నటన విషయానికి వస్తే.. టీవీ నటి అయిన రిధిమా 'బహు హుమారీ రజనీ కాంత్ ఫేమ్' అనే సీరియల్‌తో బాగా పాప్యులర్ అయ్యారు. అలాగే 'ఖత్రోన్ కే ఖిలాడి 9', 'హైవాన్', 'ఫియర్ ఫ్యాక్టర్' వంటి టెలివిజన్ షోలలో కూడా ఆమె కనిపించారు.



